అన్నవరం రైల్వేగేటు వద్ద ఆర్‌వోబీ..!

కాకినాడ కలెక్టరేట్: జిల్లాలోని అన్నవరం రైల్వేగేటు వద్ద పైవంతెన (ఆర్వోబీ) నిర్మాణానికి కేంద్రం చర్యలు చేపట్టింది. ఇక్కడ ఆర్వోబీ ఏర్పాటు చేయాలని ఎప్పటి నుంచో పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. గతంలో కదలిక వచ్చినా నిలిచిపోయింది. తాజాగా కేంద్ర ప్రభుత్వం ఇక్కడ ఆర్వోబీ నిర్మాణానికి భూసేకరణ చేపట్టాలని కలెక్టరేట్‌కు ప్రతిపాదనలు పంపింది. జిల్లాలో అత్యంత రద్దీగా ఉండే రైల్వేగేటు జాబితాలో అన్నవరం ముందంజలో ఉంది. దీంతో అన్నవరం, గోపాలపట్నం, ఎ.కొత్తపల్లి గ్రామాల పరిధిలో 5.423 ఎకరాల భూసేకరణ చేపట్టాలని కేంద్రం ప్రతిపాదనలు పంపింది. గోపాలపట్నం పరిధిలో 3.522 ఎకరాలు, ఏ.కొత్తపల్లి పరిధిలో 0.854 ఎకరాలు, అన్నవరంలో 1.047 ఎకరాలు చొప్పున భూమిని సేకరించాలని సర్వే నంబర్లతో సహా ప్రతిపాదించారు. దీనిపై కలెక్టరేట్ అధికారులు కసరత్తు మొదలుపెట్టారు. త్వరలో రైల్వే, రెవెన్యూ శాఖలు సంయుక్త సర్వే నిర్వంచనున్నాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పంచాయతీరాజ్ & రూరల్ డెవలప్‌మెంట్ డిపార్టుమెంటు

ఎ.క.నెం.1/2025 గ్రామపంచాయతీ కార్యాలయము, ఎ.అన్నవరం Dt.: 24-01-2025

టెండర్ నోటీసు

ఇందుమూలంగా శంఖవరం మండలం - ఎ.అన్నవరం గ్రామ పంచాయతీలోది. 14-02-2025వ తేదీ మధ్యాహ్నం 2.00ల సమయం నందు శంఖవరం మండలం, ఎ.అన్నవరం గ్రామ పంచాయతీకి చెందిన పాత బస్టాండు వద్ద గల షాపింగ్ కాంప్లెక్స్‌పై మొదటి మరియు రెండవ అంతస్తులలో వ్యాపారం చేసుకొనుటకు ఆసక్తిగల వ్యక్తులు నుండి 15 సం॥లు కాలం వరకు లీజుకు తీసుకొనుటకు సీల్డ్ టెండర్లు తీసుకొనబడును. అదేరోజు సాయంత్రం 4.00లకు టెండరుదారుల సమక్షంలో తెరిచి ఎక్కువ అద్దె చెల్లించు ఆసక్తి యున్నవారికి గ్రామ పంచాయతీ తీర్మానం. శ్రీ జిల్లా పంచాయతీ అధికారి వారి అనుమతులకు లోబడి గ్రామ పంచాయతీ నోటీసు బోర్డులో అతికించిన అన్ని షరతులుకు లోబడి అప్పగించబడును. గ్రామ పంచాయతీ ఆదాయం మెరుగు పరిచే ఉద్దేశంతో ఈ ప్రకటన చేయడమైనది. సీల్డ్ టెండర్లు వేయువారు డిపాజిట్స్‌ను అదేరోజు టెండరు వేయుటకు ముందుగా చెల్లించి ప్రస్తుత భవనంలను షరతులు చూసుకొని సీల్డ్ టెండర్లు దాఖలు చేయవలెను.

సం/- శెట్టిబత్తుల కుమార్‌రాజా, సర్పంచ్, గ్రామ పంచాయతీ, ఎ.అన్నవరం, శంఖవరం మండలం

సం/- వాడ్రేవు చక్రవర్తి, పంచాయతీ కార్యదర్శి గ్రేడ్-1, గ్రామ పంచాయతీ, ఎ.అన్నవరం,

PARAS

పృథ్వీ ఎసెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్

రిజిస్టర్డ్ మరియు కార్పొరేట్ కార్యాలయం D.No.1-55, రాజ ప్రాసాదము, 4వ అంతస్తు, వింగ్-1, మసీదు బండ రోడ్డు, కొండాపూర్, హైదరాబాద్-84.

CIN: U67120TG2007PLC053327, టెలిఫోన్ నెం: 040-41413333, ఫ్యాక్స్: 040-41413301., E మెయిల్: co@paras.org.in, వెబ్: www.paras.org.in

M/s. సినర్జి బయోరిసైనరీస్ ప్రైవేటు లిమిటెడ్ యొక్క సెక్యూర్డ్ ఆస్తి అమ్మకం కొరకు సీల్డు టెండర్స్ - కమ్- వేలం కోరుతూ ప్రకటన

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(రూల్ 8 (6) యొక్క నిబంధనలను చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 (6) యొక్క నిబంధనలతో చదువుకోవల్సిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు E- వేలం అమ్మకం ప్రకటన

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీతలకు మరియు హామీదారు(ల)కు ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనకా పెట్టబడిన దిగువ తెలిపిన స్థిరాస్తులను M/s. పృథ్వీ ఎసెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిచే నిర్మాణాత్మక స్వాధీనం చేసుకోబడినది. M/s. సినర్జి బయోరిసైనరీస్ బయోరిసైనరీస్ ప్రైవేటు లిమిటెడ్ నుండి M/s పృథ్వీ ఎసెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్‌కు గల బకాయి 31-12-2024 నాటికి రూ. 25,51,60,611/- (ఇరవై ఐదు కోట్లు ఏభై ఒక్క లక్షల అరవై వేల ఆరు వందల పదకొండు రూపాయలు మాత్రమే)లతో పాటు దానిపై తదుపరి వడ్డీ మరియు వ్యయాలను రాబట్టుట కొరకు "ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది అలానే మరియు అక్కడ ఏదైతే ఉందో అదే" ప్రాతిపదికన 10-03-2025న విక్రయించబడుతుంది.

స్థిరాస్తి వివరము

ఐటమ్ నెం.	ఆస్తుల వివరము	
1	రిజర్వు ధర: రూ.1,50,00,000/-	ధరావతు (EMD) రూ.15,00,000/-
	ఆంధ్రప్రదేశ్, సామర్లకోట మండలం, జగ్గమగారిపేట R.S.No.120 వద్ద గల ప్లాంట్ మరియు మెషినరీ యావత్తు.	
2	రిజర్వు ధర: రూ.1,85,00,000/-	ధరావతు (EMD) రూ.18,50,000/-
	M/s. సినర్జి బయోరిసైనరీస్ ప్రైవేటు లిమిటెడ్‌కు చెందినది ఆంధ్రప్రదేశ్, సామర్లకోట మండలం, జగ్గమగారిపేట, R.S.No.120 వద్ద ఎక. 1.50 సెంట్లు మరియు ఎ.0.24 సెంట్లు విస్తీర్ణం (మొత్తం విస్తీర్ణం ఎక.1.74 సెంట్లు) గల భూమి & భవనములు ఆస్తి యావత్తు.	

ఎక.1.50 సెంట్లకు సరిహద్దులు
తూర్పు: శ్రీ మసీన సత్యనారాయణ భూమి, పడమర: శ్రీ కొప్పిసెట్టి సుబ్బన్న మరియు ఇతరులచే విక్రయించిన భూమి, ఉత్తరం: పుంత, దక్షిణం: సినర్జి బయోరిసైనరీస్ ప్రైవేటు లిమిటెడ్‌కు చెందిన ఎక.0.24 సెంట్ల భూమి.

ఎక.0.24 సెంట్లకు
సరిహద్దులు: తూర్పు: శ్రీ మసీన సత్యనారాయణ భూమి, పడమర: శ్రీ కొప్పిసెట్టి సుబ్బన్న మరియు ఇతరులచే విక్రయించిన భూమి, ఉత్తరం: M/s సినర్జి బయోరిసైనరీస్ ప్రైవేటు లిమిటెడ్‌కు చెందిన భూమి దక్షిణం: చెరువు గర్భంకు చెందిన భూమి.

గమనిక: పైన తెలిపిన ఐటమ్ నెం.2 యొక్క అమ్మకం ఐటమ్ నెం.1 యొక్క అమ్మకానికి లోబడి మాత్రమే ఉంటుంది.

ఎన్‌కంబ్రెన్స్/ లిటిగేషన్స్ యొక్క పట్టిక:

క్రమ సంఖ్య	న్యాయస్థానం	కేసు నెం.	స్థాయి
1	డెట్ రికవరీ ట్రిబునల్ విశాఖపట్నం	SA 168/2022	పెండింగ్
2	ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం	CRP 228/2023	పెండింగ్

అమ్మకం యొక్క వివరమైన నియమనిబంధనల కొరకు M/s. పృథ్వీ ఎసెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ అనగా www.paras.org.in/tenders నందు పొందుపర్చిన లింక్‌ను చూడండి. షెడ్యూల్ ఆస్తి/ ఆస్తుల యొక్క అమ్మకం సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ http://www.bankeauctions.com ద్వారా "ఆన్‌లైన్ - ఆక్షన్‌సేల్"ను స్వీకరించడం ద్వారా జరుగుతుంది. E-వేలం తేది, బిడ్ ఫారం దాఖలుకు చివరి తేది, రిజర్వు ధర, ధరావతు, బిడ్ పెంపుదల మొత్తం మరియు E-వేలం సమయం యొక్క వివరాలు దిగువ వివరించబడినది.

E - వేలం తేది: 11-03-2025 (మంగళవారం)

బిడ్ దాఖలుకు చివరి తేది: 10-03-2025 (సా. 5.00 గం॥ లోగ)

	వేలం సమయం	బిడ్ పెంపుదల
ఐటమ్ నెం.1	ఉ.11.00 గం॥లు, ఉ.11.30 గం॥లు	రూ.25,000/-
ఐటమ్ నెం.2	ఉ.11.30 గం॥లు, మ.12.00 గం॥లు	రూ.25,000/-

* వేలం ముగింపు సమయానికి ముందు బిడ్ వేయబడినచో, ప్రతిసారి 5 నిమిషాల ఆటో ఎక్స్‌టెన్షన్ క్లాజ్‌తో ఇ-వేలం సమయం అనగా ఇ-వేలం సమయం ప్రతిసారి 5 నిమిషాలు పొడిగించబడును.
సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ https://www.bankeauction.com ద్వారా "ఆన్‌లైన్ ఇ-వేలం"లో పాల్గొనవల్సిందిగా ప్రజానీకం కోరబడుచున్నారు. సర్వీసు ప్రొవైడర్ చిరునామా వివరాలు: మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సంప్రదించబడవలసిన వ్యక్తి: 1) శ్రీ ధరణి కృష్ణ, కాంటాక్ట్ నెం.9948182222, ఇ-మెయిల్ ఐడి: 1)dharani.p@c1india.com & 2) andhra@c1india.com
పాల్గొనదలచిన వారు/ బిడ్డర్లు ఇ-వేలం అమ్మకం వివరమైన నియమనిబంధనల కొరకు వెబ్‌సైట్ https://www.bankeauction.com మరియు www.paras.org.inను అనుసరించవల్సిందిగా విజ్ఞప్తి మరియు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, యూజర్ ఐడి, పాస్‌వర్డ్, సహాయం, విధానం, ఇ-వేలం వగైరా గురించి ఆన్‌లైన్ శిక్షణ కొరకు, వారి బిడ్ ఫారాల దాఖలు కొరకు మరియు ఇ-వేలం అమ్మకం ప్రొసీడింగ్స్‌లో పాల్గొనుట కొరకు సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించవల్సిందిగా కూడా కోరబడుచున్నారు. పాల్గొనదలచిన వారు ఇఎండి మొత్తాన్ని RTGS/NEFT/ ఫండ్స్ ట్రాన్స్‌ఫర్ ద్వారా సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క దిగువ తెలిపిన ఇ-వేలం కలెక్షన్ ఖాతాకు జమ చేయవలెను.

ఖాతా నెం.	100631100000229
సెక్యూర్డ్ క్రెడిటార్	మెసర్స్ పృథ్వీ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్
బ్యాంక్	యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
శాఖ	మిడ్ కార్పొరేట్ శాఖ, పంజగుట్ట, హైదరాబాద్
IFSC కోడ్	UBIN0577901

పై వేలం పట్టికలో తెల్పిన చివరి తేది లోపు అవసరమైన వివరాలు అనగా ఇఎండి డిపాజిట్ రుజువు, పాన్ కార్డు, ఆధార్, చిరునామా మరియు ఐడి రుజువులతో ఆన్‌లైన్‌లో బిడ్ ఫారాలను దాఖలు చేయవల్సిందిగా ఔత్సాహిక బిడ్డర్లకు విజ్ఞప్తి. ఔత్సాహిక బిడ్డర్లు తగువిధంగా పూరించిన బిడ్‌ఫారం హార్డుకాపీతోపాటు పై డాక్యుమెంట్ల స్వీయధృవీకృత కాపీలను రిజిస్టర్డు పోస్టు/ స్పీడ్ పోస్టు/ కొరియర్ ద్వారా ఈ క్రింది చిరునామాలోని దిగువసంతకదారుల చిరునామా: శ్రీ పి.రామకృష్ణ చౌదరి, అధీకృత అధికారి, మెసర్స్ పృథ్వీ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్, డోర్ నెం.1-55, 4వ అంతస్తు, 'రాజ ప్రసాదము', మసీదుబండ రోడ్, కొండాపూర్, హైదరాబాద్ 500084 వారికి 10.03.2025 సా.5.00 గం.లోగా పంపవలెను. తపాలా జాప్యాలు అంగీకరించబడవు.
ఇ-వేలంలో పాల్గొనే ముందు ఆస్తిని చూసి ఆస్తి వివరాల గురించి కూడా స్వయంగా సంతృప్తి చెందవల్సిందిగా ఔత్సాహిక బిడ్డర్లకు విజ్ఞప్తి.
ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం: 25.02.2025న ఉ.11.00 గం. నుండి మ.2.00 గం. మధ్య.
వివరమైన సందేహ నివృత్తులు, నియమనిబంధనలు, మార్గదర్శనం, షెడ్యూలు ఆస్తి తనిఖీ, ఇ-వేలం అమ్మకానికి ఉంచిన ఆస్తి టైటిల్ డీడ్స్ మరియు ఇటీవలి ఎన్‌కంబ్రెన్స్ సర్టిఫికెట్లను చదువుకొనుట, ఆస్తి టైటిల్ గురించి తగు జాగ్రత్త వహించడం మరియు స్వయంగా సంతృప్తి చెందుటకు శ్రీ మొహమ్మద్ యాసీర్, సీనియర్ మేనేజర్‌ను మొబైల్ నెం. 91-7032806200, కార్యాలయ ల్యాండ్ లైన్ నెం.040-41413341, ఇమెయిల్ ఐడి: yaseer@paras.org.inను సంప్రదించవల్సిందిగా కూడా ఔత్సాహిక పాల్గొనువారికి విజ్ఞప్తి. ఏదేని కారణం వలన పైన ఇందులో తెలిపిన షెడ్యూలు వేలం రద్దయునచో, SARFAESI చట్టం, 2002 లోని నిబంధనల క్రింద ప్రైవేట్ ఒప్పందంచే ఈ నోటీసు ద్వారా వేలం క్రింద సెక్యూర్డ్ ఆస్తులను విక్రయించు హక్కు PARAS కలిగి ఉంటుంది. పైన తెలిపిన తేదీన అమ్మకం నిర్వహించుట మరియు ఇతర వివరాలను గురించి మెసర్స్ సినర్జి బయోరిసైనరీస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క రుణగ్రహీత/ తనఖారుణగ్రస్తులు/ గ్యారంటార్లకు ఇది నోటీసుగా కూడా ఉంటుంది.

తేది: 28-01-2025 (అధీకృత అధికారి)
ప్రదేశం: హైదరాబాద్ మెసర్స్ పృథ్వీ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్

పట్టు సాధిస్తే... ఫలితం పదిలం

తెలుగులో వెలుగు ఇలా..

ఈ ఏడాది మారిన పాఠ్యపుస్తకాలు, ఎస్సీఈఆర్టీ వారు ఇచ్చిన నమూనా ప్రశ్నపత్రాల ఆధారంగా పరిశీలిస్తే ..పాఠ్యాంశాల నుంచి అవగాహన, ప్రతిస్పందనకు 32 మార్కులకు, పరిచిత పద్యాలు, ప్రశ్నలకు సమాధానాలు రాయాలి. ఉపవాచకం నుంచి ఇచ్చిన వాక్యాలు ఏ కాండకు చెందినవో గుర్తించి పేర్లు రాయాలి. అపరిచిత గద్యం, పేరాల్లో ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు పూర్తి వాక్యంలో రాయాలి. లేఖ, కరపత్రం, సంభాషణ ప్రకటన, వర్ణన, అభినందన పత్రం, వ్యాసంలో ఇప్పటిదాకా సాధించిన వాటిపై అవగాహనతో రాయొచ్చు. భాషాంశాలు, వ్యాకరణాంశాలపై పట్టు సాధిస్తే వంద మార్కులు తథ్యం.

- పి.తిరుమలరావు, వెంటూరు

హిందీలో సాధనతో..

భాగం-1లో బిట్టు నమూనా ప్రశ్నపత్రంలోని వరుస సంఖ్య ప్రశ్నలను అవగాహన చేసుకుని బాగా సాధన చేయాలి. భాగం-2లో 9,10 పాఠాల నుంచి గద్యాంశం మీద, 3,5 పాఠాల నుంచి పఠిత పద్యాంశం మీద ప్రశ్నలుంటాయి. భాగం-3లో కవి పరిచయం, ఐదారు వాక్యాల్లో రాయాలి. భాగం-4 బాగా రాయడానికి సాఖీ పాఠంలో మొదటి నాలుగు దోహాలు బాగా కీలకం. ఉపవాచకం నుంచి 1,2 పాఠాలు బాగా చదవాలి. పద్య భాగంలో 3,4,5 పాఠాలు, గద్యంలో 8,9,13 పాఠ్యాంశాలు నుంచి 8 మార్కుల ప్రశ్నలు వస్తాయి. లేఖకు 8 మార్కులు సులభంగా వస్తాయి.

- బాబీకృష్ణ, వాకతిప్ప

ఆంగ్లంలో మార్పులు గమనించాలి

ఈ ఏడాది ఆంగ్లం ప్రశ్నపత్రంలో కొన్ని మార్పులు జరిగాయి. 20వ ప్రశ్నలో డైరెక్ట్ అండ్ ఇన్ డైరెక్ట్ స్పీచ్ తప్పుల్లేకుండా రాయగలగాలి. డిస్క్రిప్టివ్ రైటింగ్, స్క్రిప్ట్ రైటింగ్ ఫర్ స్పీచ్ పై శ్రద్ధ పెట్టాలి. జంబుల్డ్ వాక్యాలు, క్లాజుతో ఇచ్చిన వాక్యాలు కలపడం సాధన చేయాలి. ఆర్టికల్స్, ప్రిపొజిషన్స్ అవగాహన చేసుకుని సులభంగా జవాబివ్వచ్చు. ప్రిఫిక్స్, సఫిక్స్, మ్యాచింగ్, సజిషన్స్ వాక్యాలు సులువుగా రాయాలి. డైరీ ఎంట్రీ, లెటర్ రైటింగ్, ఇచ్చిన బార్ ఛార్ట్, లేదా పై ఛార్ట్ అంశాలు తేలికే.

- చామర్తి శ్రీరామచంద్రమూర్తి, చెల్లూరు

పదో తరగతి పరీక్షలకు సమయసారిణి విడుదలైంది. వంద శాతం ఉత్తీర్ణత సాధించడానికి జిల్లా విద్యాశాఖాధికారి డా. షేక్ సలీం బాషా సూచనలతో అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కృషి చేస్తున్నారు. ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు జరుగుతున్నాయి. వంద రోజుల ప్రణాళిక పక్కాగా అమలవుతోంది. అత్యధిక మార్కులు సాధించేందుకు విషయ నిపుణులైన ఉపాధ్యాయులు పలు సూచనలు చేశారు.

- న్యూస్‌టుడే, పామర్రు, రామచంద్రపురం

గణితంలో వందకు వంద



గణితంలో వందకు వంద వస్తాయి. మొత్తం 14 పాఠ్యాంశాల్లో కేవలం ఆరుపై దృష్టి పెడితే 60 మార్కులు ఖాయం. అన్ని అధ్యాయాల్లో ముఖ్య సూత్రాలు,. నిర్వచనాలు, ఛార్టులపై రాసి గోడలకు తగిలించుకుని పునశ్చరణ చేసుకోవాలి. వాస్తవ సంఖ్యలు, బహుపదులు, నిరూపకరేఖాగణితం, సంభావ్యతల్లో 8 మార్కుల ప్రశ్నలు 5 తప్పని సరిగా వస్తాయి. థేల్స్ సిద్ధాంతం, విపర్యయం, వృత్తాల్లో స్పర్శరేఖ పొడవు సాధన చేయాలి.

- రాయుడు సాంబశివరావు, వెంకటాయపాలెం

సాంఘికశాస్త్రంపై నిర్లక్ష్యం వద్దు



సాధారణంగా సాంఘికశాస్త్రం సులువని, ఆఖరి పరీక్ష అని నిర్లక్ష్యం చేసి విద్యార్థులు దెబ్బ తింటున్నారు. అలా వద్దు. పటనైపుణ్యాలు అవసరం, పట్టికలు, గ్రాఫులు ఇచ్చి విశ్లేషించమన వచ్చు. ప్రపంచ, భారత దేశ పటాలు రెండూ గుర్తించగలగాలి. ప్రశంస-సున్నితత్వం కింద వినియోగదారులు అవగాహన పెంచుకోవడానికి నినాదాలు రాయండి. సమకాలీన అంశాల మీద ప్రతిస్పందనలు ప్రశ్నించడం, విద్యాప్రమాణాల మీద మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు నిరక్షరాస్యత, ఆదాయ అసమానతలు, వంటి వాటిమీద ప్రశ్నలు వచ్చే అవకాశం ఎక్కువ. ఎనిమిది మార్కుల ప్రశ్నల్లో 8 పాయింట్లు తప్పకుండా రాస్తేనే 8 మార్కులూ వస్తాయి. బ్లూప్రింట్ ప్రకారం ఒక మార్కు ప్రశ్నలు సాధన చేయండి .

- కృష్ణారెడ్డి, ఈతకోట

భౌతికశాస్త్రం 50 మార్కులకే

భౌతికశాస్త్రంలో అమూర్త భావనలు అధికం, 50 మార్కులకు పరీక్ష ఉంటుంది. నాలుగు మార్కుల ప్రశ్నల్లో ఆమ్లాలు, క్షారాలు, లవణాల పాఠం నుంచి కాంతి పరావర్తనం, వక్రీభవనం నుంచి చిత్రపటాలు, సాధన చేయాలి. 8 మార్కుల ప్రశ్న విషయాని కొస్తే మానవుని కన్ను రంగుల ప్రపంచం, ప్రవాహ విద్యుత్తులో 15వ ప్రశ్న ఉంటుంది. 16వ ప్రశ్నలో రసాయన చర్యలు-రకాలు, సమీకరణాలు తుల్యం చేయడం, 17వ ప్రశ్నల్లో ప్రయోగశాల కృత్యంలో లోహాలు, అలోహాలు, ప్రవాహ విద్యుత్తు యొక్క అయస్కాంత ప్రభావాల్లో ఉండచ్చు. క్షయకరణం, ద్రావణాల్లో లోహాల చర్య కూడా ముఖ్యమైనవే.

- ప్రక్కి వీరబ్రహ్మానందం, కె.గంగవరం

జీవశాస్త్రంలో స్కోరు సాధ్యం

జీవశాస్త్రం 50 మార్కులూ సాధించుకోవచ్చు. మానవ విసర్జక వ్యవస్థ, పుష్పనిర్మాణం, స్త్రీ ప్రత్యుత్పత్తి, మానవునిలో లింగ నిర్ధారణ, చిత్రాలు బాగా సాధన చేయాలి. కిరణ జన్య సంయోగ క్రియ ప్రయోగాలు, రైజోపస్ ఉపయోగాలు నేర్చుకోవాలి. పట్టికలు, పేరాగ్రాఫ్ ఆధారిత ప్రశ్నలు సులువుగా రాయడం అలవాటు చేసుకోవాలి. చిత్రాలు వేయడానికి పెన్సిల్‌తో పాటు రంగు పెన్సిళ్లు, వాడవచ్చు. ఎంత చదివామన్నది కాకుండా ఎలా రాశామన్నది ముఖ్యం.

- పసగాడి హరిసూర్యనారాయణ, పామర్రు

సత్యదేవుని హుండీ ఆదాయం రూ.1.33 కోట్లు

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం సత్యదేవుని హుండీ ఆదాయం రూ.1.33 కోట్లు సమకూరింది. గత 30 రోజులకు హుండీ ఆదాయాన్ని ఛైర్మన్ ఐ.వి.రోహిత్, ఈవో వి.సుబ్బారావు సమక్షంలో గురువారం లెక్కించారు. రూ.1,27,31,994 నగదు, రూ. 5,84,050 చిల్లర నాణేలు మొత్తం రూ. 1,33,16,044 ఆదాయం వచ్చిందని ఆలయ అధికారులు తెలిపారు. రోజుకు సగటున రూ.4,43,868 ఆదాయం సమకూరింది. 62.2 గ్రాముల బంగారం, 525.7 గ్రాముల వెండి, పలు విదేశీ డాలర్లు కూడా హుండీల ద్వారా వచ్చాయి.

స్విగ్గీ, జొమాటోపై పది రోజుల్లో నిర్ణయం

ఏపీ హోటళ్ల సంఘ అధ్యక్షుడు స్వామి

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.వి.స్వామి

ఈనాడు, కాకినాడ: రాష్ట్రంలోని హోటళ్లలో స్విగ్గీ, జొమాటో ఆర్డర్లను కొనసాగించాలా..? వద్దా.. అనే అంశంపై 10 రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని ఆంధ్రప్రదేశ్ హోటళ్ల సంఘ (ఏపీహెచ్ఏ) రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.వి.స్వామి తెలిపారు. కాకినాడ, తూర్పుగోదావరి జిల్లా హోటళ్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో కాకినాడలో ఏపీహెచ్ఏ కార్యనిర్వాహక కమిటీ రెండోరోజు సమావేశంలో గురువారం ఆయన మాట్లాడారు. స్విగ్గీ, జొమాటో ఆర్డర్లను గతంలో బహిష్కరించామని, దీనిపై తుది నిర్ణయం తీసుకునేందుకు రాష్ట్ర స్థాయిలో కమిటీ వేశామన్నారు. విజయవాడలో అన్ని జిల్లాల అధ్యక్షులతో సమావేశం పెట్టి నిర్ణయం తీసుకుంటామన్నారు. హోటళ్ల యాజమాన్యాన్ని సంప్రదించకుండా అధిక ధరలు నిర్ణయించడంపై ఏపీహెచ్ఏ తరపున అభ్యంతరం వ్యక్తంచేశారు. హోటల్ యాజమాన్యం తక్కువ ధరలకు అమ్ముతుంటే.. ఆయా సంస్థలు అధిక ధరలు నిర్ణయించడం సరికాదన్నారు. ఫుడ్ డెలివరీకి కొత్త కొత్త యాప్‌లు అందుబాటులోకి వచ్చాయని గుర్తుచేశారు. హోటళ్ల యాజమాన్యాలు పెట్టుబడులకు ముందుకొస్తే ఏపీ హెచ్ఏ తరపున ప్రభుత్వాన్ని సంప్రదిస్తామన్నారు. పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ సూచన మేరకు కాకినాడ బీచ్ శుభ్రతలో ఏపీహెచ్ఏ కాకినాడ బృందం భాగస్వామ్యం అవుతుందన్నారు. సభలో ఏపీహెచ్ఏ కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.రఘువీర్, కార్యదర్శి ఎం.నాగరాజు, కోశాధికారి పూర్ణచంద్, కాకినాడ హోటళ్ల సంఘ అధ్యక్ష కార్యదర్శులు వై.వెంకటేశ్, వి.వి.వి.వర్మ, తూర్పుగోదావరి జిల్లా సంఘ అధ్యక్ష కార్యదర్శులు సుబ్బరాజు, వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

చినశంకర్లపూడిలో మిరియాల వారి ఆవు దూడలకు జన్మదినోత్సవం

ఆవుదూడలకు పుట్టినరోజు వేడుక

ప్రత్తిపాడు: ఆవు దూడలకు మొదటి పుట్టిన రోజు సందర్భంగా కేకు కోశారు. పది మంది బంధువులను పిలిచి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ వేడుక ప్రత్తిపాడు మండలంలోని చినశంకర్లపూడిలో గురువారం జరిగింది. గ్రామానికి చెందిన సోదరులు మిరియాల వెంకన్న, కృష్ణ ఇంట్లోని ఆవు గత ఏడాది రెండు కవల దూడలకు జన్మనిచ్చింది. వాటికి రామలక్ష్మణులుగా నామకరణం చేశారు. వాటిపై ఉన్న వాత్సల్యంతో మొదటి పుట్టిన రోజును బంధుమిత్ర సమేతంగా ఘనంగా జరిపారు. దూడలకు స్నానాలు చేయించి ముస్తాబు చేశారు. కేకు కోశారు. తెదేపా సీనియర్ నాయకుడు మిరియాల శ్రీను ఈ వేడుకలకు హాజరయ్యారు. వ్యవసాయంలో చేదోడుగా ఉండే మూగజీవాలను తమ ఇంట పిల్లలుగానే భావిస్తామని, ఏటా వాటికి జన్మదిన వేడుకలు నిర్వహిస్తామని వెంకన్న, కృష్ణ తెలిపారు.

ఢాం అని పేలితే.. దౌడు తీయాల్సిందే..

తుని: పట్టణవాసులను కోతులు, శునకాలు తదితర జంతువులు బేజారెత్తిస్తున్న సంగతి తెలిసిందే. కోతులు మరికొన్ని జంతువులు రైతుల పంటను ధ్వంసం చేస్తూ హల్‌చల్ చేస్తున్నాయి. దీన్ని దృష్టిలో పెట్టుకుని కొందరు తుపాకీ మాదిరిగా కనిపించే ఓ పరికరాన్ని తయారుచేశారు. మార్కెట్‌లో సులువుగా దొరికే ప్లాస్టిక్ గొట్టాలు, గ్యాస్ స్టౌవ్ లైటర్‌ను వినియోగించి దీన్ని రూపొందించారు. ఈ పరికరానికి ఉన్న రంధ్రంలో గ్యాస్ వెల్డింగ్‌కు వాడే కార్బైడ్ చిన్న ముక్కను పెట్టి లైటర్‌ను వెలిగిస్తే.. ఢాం.. ఢాం అంటూ శబ్దం వస్తోంది. ఈ ధ్వనికి సమీపంలోని జంతువులు పరుగు లంఘించుకుంటున్నాయి. నాగ్‌పూర్ నుంచి వచ్చిన సుమారు 20 మందితో కూడిన బృందం తుని ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో తాత్కాలిక వసతి ఏర్పాటు చేసుకుని ఒక్కొక్కటి రూ.200కు విక్రయిస్తున్నారు. దీంతో కేవలం శబ్దం వస్తుందని, ఎవరికీ హాని లేదని పరికరాన్ని వాడి చూపిస్తూ విక్రయిస్తున్నారు.

ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలి

తునిలో భారీ ప్రదర్శన చేపట్టిన ఎమ్మార్పీఎస్ నాయకులు

తుని పట్టణం: గడిచిన 30 ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణను ప్రభుత్వాలు తక్షణమే అమలుచేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు కొ